గ్రహస్థితి:

మేషంలో కేతువు; వృషభంలో కుజుడు; కన్యలో గురువు; తులలో రాహువు; వృశ్చికంలో శని; శుక్రుడు 20 వ తేదీ సాయంత్రం వరకు కుంభంలో త్వాత మీనంలో. మీనంలో సూర్య, బుధులు; చంద్రుడు కన్య, తుల, వృశ్చిక, ధనుస్సులలో.

* * * *

జంగారు ధర, 17, 18, 19 తేదీలలో పెరుగుదలలో ఉండి, తరువాత తగ్గుతవి.

* * * *

వేరుశనగ పప్పు, నూనె ధరలు 17, 18, 19 తేదీలలో మందీగా ఉండి, తరువాత తేజీ అవుతవి.

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

గత వారంకన్నా యీ వారం యెక్కువ ఆశాంతితో గడిచే లక్షణాలు ఉన్నవి. ఆరోగ్యంలోని చిక్కులు, ఆర్థికపు చిక్కులు, వ్యవహారాలలోని వ్యత్యాసాలు, ఈ వారం చాలా చికాకు పెట్టుతవి. దీనిని మీరు నిగ్రహించి ఒకటి రెండు వారాలు గడిపితే, పరిస్థితులు కొంత దక్కుబడుతవి. మీరు తొందరపడితే మీరు పెట్టుకొన్న కార్యకలాపాలు చాలా తల్లి క్రిందులు అవుతవి. వృత్తి, వ్యాపారాలలో చుకుక్కైన నడక ఉండదు, ఒక రకమైన స్తంభన ఏర్పడుతుంది. చిరుద్యోగైన నలభాలు చెప్పే యిద్దరు మనుష్యుల మధ్య కొంత నలగవలసి వస్తుంది. స్త్రీరాస్తాని పెంపు చేపే ప్రయత్నాలు ఈ వారం అందిరావు. 20, 21, 22 తేదీలలో ఫలితం లేని శ్రమ; త్రిప్పట

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం చాలా వరకు యోగదాయకంగా ఉంటుంది మీ ఆలోచనలు, ప్రయత్నాలు ఈ వారం ఫలితానికి వచ్చే సూచనలు కనబడుతున్నవి ఈ సంబంధంలో పోరాగాల అధికారులు మాటనేర్పరితనంగల వ్యవహారజ్ఞులు మీకు సహాయం, చేస్తారు. ఈ వారం డబ్బు చిక్కు కూడా ఉండదు. ఈ వారం వృత్తి, వ్యాపారాలలో కొత్త మార్పులు కొన్ని వస్తవి; ఆ మార్పులు చాలా కాలం నిలకడగా ఉండి, గౌరవాన్ని లాభాన్ని ఇస్తవి; అంటే గాకుండా, వృత్తి, వ్యాపారాలలో యింతవరకు వదుతూ వచ్చిన శ్రమ యింకా మీద పడవలసిన అవసరం ఉండదు ఈ వారం ఉపయోగకరమైన దూరపు ప్రయాణాలు చేస్తారు. స్త్రీరాస్తివల్ల ఆదాయం పెరుగుతుంది 18, 19 వ తేదీలలో ఆనారోగ్యం; పెద్ద ఖర్చులు.

మిథునం [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర. పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం స్త్రీరాస్తికి సంబంధించిన కార్యకలాపాలలో, వ్యవహారాలలో, చాలా హుషారుగా ఉండటం అవసరం కొందరు ఆసేకరకాల చిక్కులు కలిగించటానికి ప్రయత్నిస్తారు. ఈ సంబంధంలో మీరు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా పెద్ద చిక్కులు వస్తవి. ఈవారం, వృత్తి, ఉద్యోగ సందర్భాలలో కొంతవరకు ఆనుకూలంగా ఉంటుంది, అనేక కారణాలవల్ల, శ్రమ, బాధ్యతలు పెరుగుతవి, దానితోపాటు గౌరవంకూడా



శ్రీ లక్ష్మీ భవన్
1-2/222, వాల్‌టాక్స్ రోడ్,
మద్రాసు - 3
Phone 3240 Grams SUKHLODGE
లాడ్జింగ్
ఆధునిక సౌకర్యములతో స్వంత ఇంట్లో మాదిరి మకాం చేయవచ్చును
శివ్యమైన భోజనము
పి ఆర్ మోహనరావు, ప్రొప్రయిటరు

శుద్ధమైన గ్లూకోస్
యు ఎస్ ఏ తయారి
100 పౌ బస్తాలో దొరకును
4 పౌ 1 పౌ ప్యాకెట్లలో తిరిగి ప్యాకింగ్ చేయబడింది ప్యాకెట్లకు:
శ్రీవత్స కెమికల్స్ అండ్ డ్రగ్స్ (ప్రైవేట్) లిమిటెడ్,
మద్రాసు-30

నారసింహ లేహ్యము
బంగారు చేర్చబడినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, అతిమూత్రం మొదలగు వాటిని హరించి ధాతు, రక్తవృద్ధిని, బలమును కలిగించును 20 తు. డబ్బి రు. 3-4-0. పోస్టేజి రు. 1-1-0.
పి. వి. ఏ. అండ్ కో., 'ఆయుర్వేదనిలయం' పెరిదేపి — నెల్లూరు జిల్లా

తారాబలం-చంద్రబలం

1957 మార్చి 17 వ తేదీ ఆదివారంనుంచి మార్చి 23 వ తేదీ శనివారంవరకు

పెరుగుతుంది. అయితే, డబ్బురాబడిలో చెప్పుకోగగినంత పెరుగుదల ఉండదు. ఈవారం బంధువులయొక్క కష్టసుఖాలను పైన వేసుకొని, యీరి, చివరకు. అసంతృప్తికి గురి అవుతారు. మీ ఆరోగ్య విషయాలలోకూడా మీరు జాగ్రత్తగా ఉండటం అవసరం. 20, 21, 22 తేదీలలో ఆత్మీయుల మధ్య కలతలు; త్రిప్పుట; డబ్బు యిబ్బందులు.

కర్కాటకం : [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష]

ఈ వారం కుటుంబంలో డబ్బు యిబ్బందులు యెక్కువ అవుతవి. స్త్రీరాస్తి అభివృద్ధి ప్రయత్నాలలో మీరు మొదట అందనా వేసుకొన్నదానికన్నా యెక్కువ డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తుంది. ఈ వారం తీర అసౌఖ్యానికి దారితీసే ప్రయాణాలు అధికంగా చేస్తారు. ఈ ప్రయాణాలవల్ల లోకంలో గౌరవ మర్యాదలు పెరిగే అవకాశాలు ఉన్నవి. ఉద్యోగ వ్యాపారాలలో ఉన్నతస్థితి వచ్చేటందుకు కొన్ని సూచనలు కనబడి, తిరిగి అందుకు ఆటంకాలు వస్తుంది. అయితే ఈ విషయమై బెజారు కావద్దు. నాలుగైదు వారాల తరువాత మీరు శ్రమపడకుండానేవృత్తిలో గౌరవం పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలలో గెలుపు వస్తుంది. 18, 19 తేదీలలో త్రిప్పట పెద్ద ఖర్చులు ఆశాంతి.

సింహం : [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం యెక్కువ ఆశాంతియుతమైన కాలం. కుటుంబంలోనివారి ఆరోగ్యం, డబ్బు ఖర్చులలో పెరుగుదల, స్త్రీరాస్తి సంబంధాలలో తగాదాలు మొదలయిన చిక్కులు ఏర్పడుతవి. ఈ వారంలో కొన్ని పట్టుదల వ్యవహారాలలో దిగటంవల్ల ముందుగా తెలియని పెద్ద యిబ్బందులు కొన్ని, తరువాత అనుభవంలోకి వస్తవి. అందువల్ల, ఏలయినంతవరకు వ్యవహార సంబంధాలలో రాజీగా పరిష్కారం అయ్యే అవకాశాలు ఉంటవేమో ప్రయత్నించటం మంచిది. ఉద్యోగ, వ్యాపారాలలో కూడా, చిక్కులు వచ్చే సూచనలు కనబడుతవి. అయితే, మీ ఓర్పు ముందు వెనకలు చేసేవనలలో చిక్కులు రాకుండా ఉండేటానికి ప్రయత్నించటం మంచిది. పిల్లల శుభకార్యాలు ఆలస్యంగా అయినబాటుకు వస్తవి. 21, 22 తేదీలలో దుబారా ఖర్చులు, ఆనారోగ్యం.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఈ వారం యోగదాయకంగాలేదు అని అనుకోటానికి అవకాశాలు ఉండవు. అయితే, మనస్సుకు శాంతిగాని, దేహానికి సౌఖ్యంగాని ఉండదు. కుటుంబంలో ఆత్మీయులలో వివాదాలు రావచ్చు. డబ్బు రాబడిలో పెరుగుదల కనబడినా, దానిని మించిన ఖర్చులు వచ్చి పడుతవి. ఈ వారం స్త్రీరాస్తి కొనటం మొదలయిన ప్రయత్నాలు పైన పెట్టుకొనవద్దు. కోర్టు వ్యవహారాలలో, యీ వారం అనుకూలత తక్కువ. గౌరవానికి చిక్కు రాకుండా చూసుకొనండి. పిల్లల క్షేమారోగ్యాలను గురించి యెక్కువ శ్రద్ధ చూపవలసిన అవసరం ఉంది. ఉద్యోగ, వ్యాపారాలలో చిక్కులు తలయెత్తుతవి. 17, 18 తేదీలలో పెద్దఖర్చులు, కుటుంబంలో అశాంతికర సంఘటనలు.

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం రకరకాల చిక్కులలో పడటం జరుగుతుంది. ఈ సందర్భంలో, మీరు ఎంత ఓర్పు చూపితే అంత మంచిది. లేకపోతే, శాంతి ఉండదు. ఆత్మీయుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు. శరీర శ్రమ పడతారు. కాని, యీ శ్రమ, ఖర్చులు రాబోయేవుకు రాకపోవచ్చు ఈ సంబంధంలోనే స్వంత మనుష్యుల మధ్య విరోధాలు కూడా, రావచ్చు. స్త్రీరాస్తి సంబంధమైన చిక్కులు యింకా ప్రబలమయి, వాటివల్ల డబ్బు నష్టం మొదలయిన ఇబ్బందులు ఏర్పడే సూచనలున్నవి. పిల్లల శుభకార్య సంబంధమైన ఆలోచనలు సులభంగా ఒక పరిష్కారానికి రావు. ఉద్యోగ, వ్యాపారాలలో యీ వారం రెండవ భాగంలో కొంత బాగుంటుంది. 17, 18 తేదీలలో తగాదాలు; అనారోగ్యం, పెద్ద ఖర్చులు.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

గత వారం కన్నా యీ వారం కొంత యోగదాయకంగా ఉంటుంది. మీరు పైన పెట్టుకొన్న పెద్ద ఆలోచనలు అన్నీ కార్యరూపం పొంది మంచి ఫలితాన్ని యిస్తవి. అయితే, శరీర శ్రమ యెక్కువ. పిల్లల క్షేమారోగ్యాల విషయమై యీ వారం బాగా జాగ్రత్తగా ఉండటం అవసరం. అజీర్ణం; జ్వరం మొదలయిన చిక్కులు రావచ్చు. స్త్రీరాస్తికి సంబంధించిన లేనాదేనాలలో కొత్త చిక్కులు రాగల అవకాశాలు కనబడుతవి. వీరు మనంతవరకు వాటిని, పెరగనీయకుండా, పరిష్కరించుకొనడానికి ప్రయత్నించటం మంచిది. వృత్తి, వ్యాపారాలలో యీ వారం అనుకూలమైన మార్పులు కనబడుతవి. 19, 20 తేదీలలో వ్యవహారపు చిక్కులు, శ్రమ అధికం.

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం అంతగా సుఖవంతమై వరిగా కనబడదు. శరీర ఆరోగ్యంలో తరచు చిక్కులు ఏర్పడుతూ ఉంటవి. నిలకడలేని ఆలోచనలతో చికాకు పడుతూ ఉంటారు. ఈ కారణంవల్లనే మీరు పెట్టుకొన్న స్థిరాస్తి పెంపుదల ప్రయత్నాలకు ఆటంకాలు వస్తవి. ఈ వారంఉబ్బు రాబడిలో లోటుకనబడుతుంది. ఖర్చులు మామూలుకన్నా కొన్ని రెట్లు పెరుగుతవి. బంధువర్గంలో కొందరితో విరోధ భావాలు ఏర్పడుతవి. పిల్లల ఆరోగ్య క్షేమాల విషయం సంతృప్తికరంగా ఉండదు. వృత్తి, వ్యాపారాలలో శ్రమ అధికం అవుతుంది. శ్రమకు తగిన లాభ ఫలితం కనబడదు. స్త్రీ గణపతి దేవుణ్ణి ఉపాసించటంవల్ల కొంతవరకు మనశ్శాంతి వస్తుంది. 17, 18 తేదీలలో సాటివారితో గౌరవ, మర్యాదల పెరుగుదల, పెద్ద ఖర్చులు.

మకరం : [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం బాగాయోగదాయకంగా ఉంటుంది. వృత్తి, డబ్బు సంబంధాలలో ఈ వారం శ్రమ యెక్కువ అవుతుంది. అయితే, క్రమతోపాటు గౌరవం, రాబడి పెరుగుతవి. ఈ వారం అతి ముఖ్యమైన దూరపు ప్రయాణాలు అనేకం చెయ్యటం జరుగుతుంది: స్త్రీరాస్తి పెంపుదల ప్రయత్నాలలో ఈ వారం కొంతవరకు అనుకూలంగా ఉంటుంది. అయితే, పనులు జరగటంలో ఆలస్యం యెక్కువ అవుతుంది. పిల్లల శుభ, సంతోష కార్యాల సంబంధంలో మొదట కొన్ని చికాకులు ఏర్పడి, తరువాత ఆ చికాకులు తొలగి ఆశోచనలు సరిగా నెరవేరుతవి. కోర్టు వ్యవహార సందర్భాలలో కొంత డబ్బు నష్టపడవలసివచ్చినట్లు కనబడినా, రాజీగా పరిష్కారం ఏర్పడుతుంది. 17, 18 తేదీలలో ప్రయాణాలు డబ్బు యిబ్బందులు, వివాదాలు.

కుంభం : [ధనిష్ఠ 3, 4. పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం మాట పలుకుబడితో సంఘంలో ఉన్నతస్థానం సంపాదించుకొంటారు. అధికారం, గౌరవం వృద్ధి అవుతవి. ఈ వారం డబ్బు సౌఖ్యం కుదురుకొంటవి. కొన్ని నెలల నుంచి, హెచ్చుతగ్గులతో నడుస్తూ ఉన్న డబ్బు రాబడి యీవారం నుంచి ఒక స్థిమితమైన నడక నిర్ధరుతుంది. మీ వృత్తి, వ్యాపారాలలో కొద్ది రోజుల తరువాత రాబోయే మంచి మార్పులు, యిప్పుడు ప్రారంభ దశలో కనబడుతవి. పిల్లలు, తోటలు మొదలయిన స్థిరాస్తి, వాహనాల, పాడిపశువులు మొదలయినవాటిని కొనుక్కొనే అవకాశాలు ఉన్నవి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. 18, 19 తేదీలలో మీనంలో వివాదాలు; దుబారా ఖర్చులు.

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం చాలా విచిత్రంగా ఉంటుంది. ఏ నిమిషానికి ఆ నిమిషం అన్ని చిక్కులు ముంచుకొనివస్తున్నట్టు కనబడుతూఉంటుంది; కాని, ఏ యిబ్బందీ రాదు. ఎన్నటి కన్నదు, డబ్బు చిక్కు ఎదురు అవుతూ వస్తుంది. కొంత ఆశాంతి అనుభవించిన తరువాత, ఆ చిక్కు తొలగుతుంది. పైన పెట్టుకొన్న బాధ్యతలను అన్నిటినీ కొరతలేకుండా నిర్వహించగలుగుతారు. ఈ వారం ఆరోగ్యం బాగుండదు; కాబట్టి ఆహారం మొదలయిన విషయాలలో జాగ్రత్తగా ఉండటం అవసరం. చిక్కులలో ఉన్న బంధువుల బాధ్యత కొంత పైన పడుతుంది. వృత్తి, వ్యాపారాలలో ఈ వారం సమర్థులయిన మనుషుల సంబంధం, సహాయం లభిస్తవి. 20, 21, 22 తేదీలలో పెద్ద ఖర్చులు; పుణ్య ప్రయాణాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147/11 డి. బాలాజీనగర్, మద్రాసు-14.

రూపవాణి

ఫిల్ములకు పెట్టుబడి సౌకర్యం

భారతీయ చలనచిత్ర నిర్మాతలు చాలాకాలం నుంచి ఫిలిం పరిశ్రమకు ప్రభుత్వం సహాయం చెయ్యాలనీ, ఈ సందర్భంలో ఒక పెట్టుబడి సహాయక సంస్థను ఏర్పాటు చెయ్యాలనీ వాదిస్తున్నారు. అయితే, యిటువంటి సంస్థను నెలకొల్పడం ఎంతవరకు ప్రయోజనకరం కాగలదనే విషయంలో కొందరు నిర్మాతలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు.

పరిశ్రమలో స్థిరపడిపోయిన వారికి పెట్టుబడి సౌకర్యానికి యిబ్బంది లేదు కనక యిది ఏర్పాటు చెయ్యవలసిన అవసరం లేదని కొందరు నిర్మాతలు సూచిస్తున్నారు. ఇక చిన్న నిర్మాతలకు తగిన హామీలేకుండా ఈ సంస్థ సహాయం చెయ్యజాలదు కనక వారికి వీరిధంగాను ఉపకరించజాలదని వీరు విశ్వసిస్తున్నారు. అయితే, చిన్న నిర్మాతలు తగిన హామీని సంస్థకు సమర్పించి పెట్టుబడి సహాయం పొందే అవకాశంలేదు కనక సంస్థను ఏర్పాటు చెయ్యరాదనేవాదం సమంజసమైనది కాదు. ఏ పెట్టుబడి సహాయక సంస్థ కూడా ఏ వ్యాపారానికైనా తగు హామీ లేకుండా ద్రవ్య సహాయం చెయ్యజాలదు.

ఫిలిం రంగంలో స్థిరపడిపోయిన నిర్మాతలకు పెట్టుబడి సౌకర్యం లోటు లేకపోయినప్పటికీ, పెట్టుబడిదారుల యిష్టానికి బద్ధులై, వారు పెట్టిన షరతులకు అంగీకరించి, వారు సూచించిన కథలను, దర్శకులను, నటీనటులనే ఎన్నుకొని వ్యవహరించవలసిన బాధ్యత నెత్తుకొన వలసి వస్తున్నారు. ఈ సమస్యను ఫిలిం నిర్మాతల దృష్ట్యానే గాక పరిశ్రమ శ్రేయోభివృద్ధుల దృష్ట్యా కూడా పరిశీలించవలసివున్నాం.

నిర్మాతలకు కావలసింది వర్కింగ్ కేపిటల్. కాని, అప్పు పెట్టుబడికాదు. రాబడి తగ్గినా, సరిగా ఆర్థికంగా విజయం పొందినా పెట్టుబడిదారులు లేక డిస్ట్రిబ్యూటర్లు వెనుకంజ వేయడం, తమ్మిలంగా పెట్టుబడి లభ్యం కావడంలో తీవ్రమైన చిక్కు ఏర్పడడం సంభవమని ఫిలిం ఎంక్వయిరీ కమిటీ కూడా లోగడ సూచించి వుంది. కనకనే ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ ఆవశ్యకత ఏర్పడుతున్నది. దీనివల్ల పైన పేర్కొన్న యిబ్బంది తొలగగలదు.

ఫిలిం పరిశ్రమకు పెట్టుబడి సహాయం చేసే సంస్థను నెలకొల్పడం ద్వారానేగాక పరిశ్రమాభివృద్ధికి అవసరమైన యితర మార్గాలను కూడా ప్రభుత్వం పరిశీలించాలి. ఈ సహాయం చేసే పద్ధతులు విషయమై విదేశాలు ముందంజ వేసినవి. ఆ విధానాల పరిశీలన ఉపయోగకరం కావచ్చు.

ఇంగ్లండులో ఈడే నిధి ఏర్పాటు చెయ్యబడి వుంది. సినిమా థియేటర్ల నుంచి వసూలు చేసే అదనపు పన్ను నుంచి రూపొందించబడిన ఈ నిధివలె గాక, వినోదపు పన్ను క్రింద వసూలు చెయ్యబడుతున్న మొత్తం నుంచి దీనిని ఏర్పాటు చెయ్యడం యుక్తం కాగలదు. ఇంగ్లండులో వరలెవే నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్ల నుంచి అందే మొత్తానికి అనుగుణంగా నిర్మాతలు ఈ నిధి నుంచి గ్రాంటును పొంది, చిత్రం నిర్మాణం కొనసాగించుకోవచ్చు. ("స్క్రీన్"లో వ్యాసం ఆధారంగా).

చిత్రజగతి

కళాజ్యోతి ప్రొడక్షన్స్‌వారు వాహినీ స్టుడియోలో ఒక తెలుగు చిత్రం ప్రారంభించారు. దీనికి శ్రీ తిలక్ దర్శకులు. కథ, పాటలు, మాటలు శ్రీ జాషువా. ధర్మారావు నాయుడుగారు వ్రాస్తున్నారు.

* * * *

సారథీవారి "పెద్దరికాలు" చిత్రం ఏప్రిల్ నెలలో విడుదల కావచ్చు నని కొంటున్నారు. శ్రీమతి అంజలీదేవి, గిరిజ, రాగిణి, శ్రీ రేలంగి, గుమ్మడి, జగ్గయ్య మున్నగువారు ఈ చిత్రంలో నటించారు.

* * * *

శ్రీ సి. పుల్లయ్యగారి దర్శకత్వంలో రాజ్యం పిక్చర్స్‌వారి "కృష్ణ లీలలు" చిత్రం తయారవుతూ వుంది. పాటలు శ్రీ ఆరుద్ర, మాటలు శ్రీ నడాన బ్రహ్మం వ్రాస్తున్నారు. సుబర్ణ దక్షిణామూర్తిగారు సంగీతం, వాణి, టి. వి. ఎస్. శర్మగార్లు కళ నిర్వహిస్తున్నారు.

ద్వితీయ ప్రణాళిక ప్రాజెక్టులకు తోడ్పాటు

వరల్డ్ బ్యాంకి ఉద్యోగులతో శ్రీ బి. కె. నెహ్రూ చర్చ

న్యూఢిల్లీ, మార్చి 14—ఇండియా ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ బి. కె. నెహ్రూ వచ్చేనెలలో వీలీ ఒక సమయంలో ప్రపంచం బ్యాంకి ఉద్యోగులతో వర్షాల నిమిత్తం అమెరికాకు బయలుదేరి వెళ్లగలరని తెలుస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద కొన్ని ప్రాజెక్టుల నిర్వహణపై ప్రపంచం బ్యాంకి నుంచి ఋణాలను తీసుకోవడం విషయంలోనే ఈ సంభాషణలు జరుగుతాయి. క్రిందటి సంవత్సరం శ్రీ నెహ్రూ ప్రపంచం బ్యాంకి ఉద్యోగులతో జరిపిన సంభాషణల ఫలితంగా ఇండియన్ రైల్వేలు, రేవులు, మరికొన్ని యితర ప్రాజెక్టుల అభివృద్ధికి సహాయం చెయ్యడానికి ఆ బ్యాంకి అంగీకరించింది.

దక్షిణ కొరియాలో క్షామ పరిస్థితి

ప్రజలు ఆకు అలములుతిని బ్రతుకుతున్నారట

సియోల్, మార్చి 14—దక్షిణ కొరియా నేడు తీవ్రమైన క్షామ పరిస్థితిని ఎదుర్కొంటున్నదనీ, పదిలక్షల మందికిపైగా ప్రజలు ఆకు అలములను, ఎఱుకలను తిని బ్రతుకుతున్నారనీ తెలుస్తున్నది.

సుమారు 20 లక్షల మంది ప్రజలకు తిండి సమకూర్చడం అవసరమనీ, పంటల వైఫల్యంవల్ల దక్షిణ కొరియా విషమ పరిస్థితి నేడు ఎదుర్కొంటున్నదని ప్రకటించబడింది.

అమెరికానుంచి నేడు కొరియాకు 58,000 టన్నుల బియ్యం చేరింది. ఇది తుదార్థులైన ప్రజలకు వెంటనే పంచిపెట్టబడగలదట.

దిగుమతులపై నిర్బంధాలు

ప్రాన్సు నిర్ణయం

పారిస్, మార్చి 14—ఫ్రెంచి ప్రభుత్వం తన జాతీయార్థిక వ్యవస్థను కాపాడుకొనడానికి పీలుగా అరువు దిగుమతులపై నిర్బంధాలు విధించడానికి నేడు నిర్ణయించుకొంది.

నాలుగు గంటలసేపు సమాలోచనలకు పిమ్మట డిపిడెంట్ హెచ్చుదలపైన కొత్త పన్ను విధించడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

దేశం కొనుగోలుశక్తి, సాధనసంపత్తి క్షీణస్థితిలో వున్నందుననే ఈ నిర్బంధాలు అవసరమైనాయని ఫ్రెంచి ఆర్థికమంత్రి శ్రీ పాల్ రామడియర్ అన్నాడు.

ఫిలిం డైరీ

1957 ఫిలిం డైరీ—బి. బంగారుపరెడ్డి సంపాదకత్వాన వెలువడింది.

ఇంతవరకు తెలుగులో తయారైన చిత్రాలు, ఫిలిం ఎంక్వయిరీ కమిటీ చేసిన సిఫారసులపై భారత ప్రభుత్వం నిర్ణయాలు, ఫిలిం కంపెనీల, డిస్ట్రిబ్యూటర్ల, నటీనటుల, టెక్నీషియనుల, నిర్మాతల చిరునామాలు, వారి ఫోటోలు కలిపి ప్రచురించబడ్డాయి. త్రివర్ణ ముఖ చిత్రంతో అందంగా తయారైన ఈ డైరీ వెల ఒక వెల కట్టలేం! మీ దేది కోరితే అది సమర్పించుకుంటూ" నని ప్రార్థేయ పూర్వకంగా అంటూ నా రెండు చేతులూ పట్టుకొని ఆయన రెండు బాష్పబిందువులు రాల్చేడు.

చిన్నకథ

సుమారు సుమారు మూడు సంవత్సరాలకు పూర్వం జరిగిన సంగతులు. తరిగి యున్నాయనుకు. ఎంత మారిపోయి! చంద్రుడికీరుడు చాలా ఆశ్చర్య పోయేడు.

"భానూ! భానూ!" అని పిలిచేడు. జవాబు లేదు. ఇంటిలో వసారాలో కాలు పెట్టేడు. అంతా వింతగా వుంది. ఏదో ప్రతిభావిహీనంగా గోచరిస్తుంది. మంతకాలం శోభలు గోల్పోయినట్టు—అనాథత్వంవల్ల భూదేవి భయంకర స్వరూపం ధరించినట్టు—ఘోరమైన కరువు కాటకాలవల్ల జనం భయంకర దీనావస్థలకు పాల్పడ్డట్టు—యింకా ఏదో గొప్ప లోటు కలిగినట్టు—అంతా అగమ్య గోచరంగా వుంది. ఈ విపరీతానికి కారణం ఏమై వుంటుందో శేఖరాని కర్థం కాలేదు.

ఇదివర కెన్నో సార్లు తన ప్రాణ స్నేహితుడు, బాల్య స్నేహితుడు అయిన భానుమూర్తిని చూడడానికి గాని లేక స్వంత పనిమీద వచ్చినప్పుడుగాని ఆత డుంటూన్నస్థలం చేరేసరికి ఆ వాతావరణంలో కళా పరితులు తాండవిస్తుండేవి. జీవం వినా బ్రహ్మ సృష్టి తేజస్సులతో దీపించే ఎన్నో విగ్రహాలు కళ్ళకి విందులు చేస్తూండేవి.

ఉదయాన్నే సూర్యోదయ సమయానికి స్నానం ముగించుకొని, లోకానికి తేజస్సుల ద్వారా సర్వక్షేమాలనూ ప్రసాదించే పంకజాప్తుడికి ఎదురుగా నుంచొని,

"ఆరోపి మండలీ మృత్యుః పింగళ సర్వతాపనః
కవిర్విశ్వో మహాతేజా రక్త సర్వ భవోద్భవః
నక్షత్ర గ్రహ తారాణా మధిపో విశ్వభావనః
తేజసామపి తేజస్వీ ద్వాదశాత్మనమో స్తుతే."

అని భానుమూర్తి లోకాధ్యక్షుడికి అర్ఘ్యం విడిచి పెడుతూంటే అతని కోసం పైన ఎంతో మంది వేచి వుండేవారు. యిప్పు డంతా శూన్యం!

మళ్ళీ "భానూ!" అని పిలిచేడు శేఖరం. ఈసారి లోపల నుంచి అతి హీనస్వరంలో "రా. శేఖరం!" అనే జవాబొచ్చింది.

శేఖరం లోపల కాలు పెట్టేడు. పాడుపడిపోయిన కార్యాలాల వున్న ఆ ప్రదేశాన్ని చూసేసరికి శేఖరానికి చాలా విచారం కలిగింది. గబగబ లోపలికి వెళ్ళేడు.

పెరటి వసారాలో ఏదో దీర్ఘాలోచనలో పడ్డ ఒక వ్యక్తి కూర్చొని వున్నాడు. చాలా పెరిగిపోయిన గడ్డం—లోతుకుపోయిన నేత్రాలు—కళావిహీనం అయిన ముఖం—కుంగిపోయిన హృదయ శరీరాలు—ఆ వ్యక్తి "రా. శేఖరం!" అన్నాడు.

శేఖరానికి ఒళ్ళు జలదరించిన ట్టయింది. "ఏమిటీ! భానుమూర్తీ! నువ్వేనా? ఏమి టిలా అయిపోయేవు? నీ కళా నిలయం ఏమి టీ స్వరూపం ధరించింది" అని ప్రశ్నల వర్షం కురిపిస్తూ శేఖరం భానుమూర్తి రెండు చేతులూ పట్టుకున్నాడు.

భానుమూర్తి అతని కళ్ళలోకి శూన్యంగా చూస్తూ, నివారంతో ఒకసారి తల దించి మళ్ళీ పైకెత్తేడు.

కొంచెంసేపు మౌనం వహించి—హీన స్వరంలో "శేఖరం! విచారించకు. అంతా ఒక కథ. సుమారు మూడు సంవత్సరాల పూర్వంవరకూ అసమాన ప్రతిభా విభవాలతో అలరారిన నా కళా జీవితం అంతరించింది! కథకి స్వస్తి చెప్పేను!!" అని ముడతలు పడ్డ నుదుటినుంచి చెమ్మట తుడుచుకుంటూ రెండు బాష్పకణాలు రాల్చేడు భానుమూర్తి.

శేఖరం మళ్ళీ అతని రెండు చేతులూ పట్టుకొని అడిగేడు. "భానుమూర్తీ! నీవు శ్రమ అనుకోకపోతే నీ ఈ అవస్థకి కారణం చెప్పవూ" అని ప్రార్థేయ పడ్డాడు.

వడగాడ్పు లాంటి పెద్ద నిట్టూర్పు విడిచి "ఏమి చెబుతాను శేఖరం!" అంటూ భానుమూర్తి తన కథ ప్రారంభించేడు.

"సుమారు మూడు సంవత్సరాలకు పూర్వం ఒక నాడు ఉదయాన ఒక కళాచేత్త ప్రతిమ తయారు చేస్తున్నాను. పీఠిలోంచి భానుమూర్తిగారూ అని కేక వినిపించింది. నేత్రాల తీరులు సరిదిద్దుతున్న కారణంనుంచి ఒక్క క్షణం ఆలస్యం అయింది. మళ్ళీ కేక వినిపించింది. బైటకు వెళ్ళేను.

"ఒక మనిషి—మంచి స్వరూపం—ఆజానుబాహువు—పుష్టిగల దేహం —వాకిట్లో నుంచున్నాడు. "దయచేయండి" అని లోనికి తీసుకొచ్చేను. ఆయన సరసరి ఎవరా నే నేను సుమారు పూర్తిచేసిన ఆ ప్రతిమను చూస్తూ చలనం లేకుండా వుండిపోయేడు. ఐదు నిమిషాలు—పది నిమిషాలు గడిచిపోయేయి.

"అయ్యా! ఏం శలవు" అన్నాను. ఆయన మాటాడలేదు. కళా ప్రతిభను మెచ్చుకోగలిగే ఉజ్ఞ ఆయనలో వున్నందుకు సంతోషించి, ఆయన దీక్షకు, కళాభిమానానికి పొంగిపోయేను. రెండు నిమిషాలు గడిచేయి. ఆయన మళ్ళీ చైతన్యం వహించేడు. "ఏం శలవు" అని మళ్ళీ అన్నాను సవినయంగా.

"నాదిక్కు ఒక్కసారి దీనంగా చూసేడు ఆయన. వచ్చినప్పు డున్న సంతోషం, చురుకుదనం ఆయనలో లేవు. ఏదో విచారిస్తూ ఆయన అన్నాడు—

"మూర్తిగారూ! ఒక ముఖ్యమైన పనిమీద వచ్చేను. యింతవరకూ మిమ్మల్ని నాకు తెలియదు. మీ ప్రతిభ మాత్రం లోకంలో విన్నాను. యిదివరకు మీ దర్శనం చెయ్యలేదు. ఒక్క మనవి—మా కుటుంబానికి ఒక మహోపకారం—మీకు అతి స్వల్ప విషయం. మీ కళా ప్రతిభకు విలువ లేదు. యిరవైయేడు వసంతాల ప్రాయం దాటేదాటని ఒక్కగానొక్క అబ్బాయి.....ఈ మధ్య మాకు శాశ్వతంగా అగోచరం అయిపోయేడు. ఒక్కగానొక్క పుత్రుడు—ఎన్నో కలలు కన్నాం. ఎన్నో ఆశలు పెంచుకున్నాం. ధైర్యానుగ్రహం ప్రతికూలించింది. మా ఆశలు కూలిపోయేయి. మా కలలు నిశ్చయంగా కల్లలయిపోయేయి. పిన్న వయస్సులో వున్న కోడలు, ముక్కుపచ్చలారని మనుమడు మాకు ఆశగా నిల్చేరు.

"మా దురదృష్టవశాత్తు అబ్బాయిని జ్ఞప్తికి తెచ్చుకొనే మధుర చిహ్నం ఒక్కటీ లేదు. మీరు దయతో ఒక ప్రతిమ నిర్మించి మా మనస్సులకు కొంత శాంతి, నిశ్శాంతి ప్రసరింపండి. మా గ్రామం వచ్చి, మా లోగిట్లోనే వుండి, మా కోరిక నెరవేర్చండి. అసమానమైన మీ కళా ప్రతిభవానికి పీలుగా అరువు. దిగుమతులపై నిర్బంధాలు విధించడానికి నేడు నిర్ణయించుకొంది.

"ఆయన మాటలు కన్నీటి పొరలు కమ్మేసేయి. ఆయన అనుకున్నదంతా పొందిపోయేడు. కళాచేతస్సు ప్రజ్ఞవినిజజేసే నా మనస్సు సొమ్మగిల్లి పడ